# ప్రభాత ఉదయం

తెలుగు దినపత్రిక



## రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.

ఉదయం

సంప్రదించండి
ఫోన్: 93910 89608



సంపుటి: 2 | సంచిక: 239 | పేజీలు: 4 | వెల: రూ.3/- | గురువారం 5 డిసెంబర్ 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్


# హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్





- ఏషియా పసిఫిక్ జోన్లో రెండో సెంటర్
- తెలంగాణలో పెట్టుబడులకు కుదిరిన ఒప్పందం
- గూగుల్‌తో సీఎం రేవంత్ రెడ్డి కీలక ఒప్పందం
- సీఎం రేవంత్ నివాసంలో కంపెనీ ప్రతినిధి బృందం భేటీ
- డిజిటల్ స్కిల్ డెవలప్‌మెంట్‌లో తెలంగాణ ముందంజ
- గూగుల్ ముందుకు రావటం చాలా ఆనందంగా ఉంది
- ఐటీ, ఐటీ ఇంజనీరింగ్ సర్వీసెస్ హైదరాబాద్ మేటి
- ప్రపంచ వ్యాప్తంగా అభివృద్ధికి కేంద్రంగా హైదరాబాద్
- తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్, డిసెంబర్ 4 (ప్రభాత ఉదయం):** తెలంగాణ ప్రభుత్వం దిగ్గజ సంస్థ గూగుల్ కంపెనీతో కీలక ఒప్పందం చేసుకుంది. తెలంగాణలో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు గూగుల్ ముందుకొచ్చింది. దేశంలోనే మొట్టమొదటి గూగుల్ సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్‌ని హైదరాబాద్‌లో నెలకొల్పేందుకు గూగుల్ కంపెనీ నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ నగరంలో స్థాపించే సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ ప్రపంచంలోనే అయిదవది కాగా, ఏషియా పసిఫిక్ జోన్లో టోక్యో తర్వాత ఏర్పాటు చేస్తున్న రెండో సెంటర్ కావడం విశేషం గూగుల్ సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ అనేది ప్రత్యేకమైన అంతర్జాతీయ సైబర్ సెక్యూరిటీ హబ్. ఈ సేఫ్టీ సెంటర్ అధునాతన భద్రతతో పాటు ఆన్‌లైన్ సేఫ్టీ ఉత్పత్తులను అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది. అత్యాధునిక పరిశోధన, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత భద్రత, సైబర్ సెక్యూరిటీ నిపుణులు, రీసెర్చర్లకు ఈ సేఫ్టీ సెంటర్ సహకార వేదికగా మారనుంది.

భారతదేశంలో నైపుణ్యాభివృద్ధిని పెంపొందించి, ఉపాధి పెంచడం, సైబర్ సెక్యూరిటీ సామర్థ్యాలు పెంపొందించాలన్న లక్ష్యంతో ఈ సేఫ్టీ సెంటర్ పని చేస్తుంది. ఇప్పటికీ ప్రపంచ వ్యాప్తంగా భారీ సంఖ్యలో ఉద్యోగులున్న గూగుల్ సంస్థ అతిపెద్ద కార్యాలయాన్ని ..మిగతా 2లో

## రాజకీయ దురుద్దేశంతో ఫిర్యాదు


**నా ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే తప్పుడు కేసులు**
**తగిన సాక్ష్యాధారాలు సేకరించకుండానే ఎఫ్ఐఆర్ నమోదు**
**హైకోర్టులో హరీశ్‌రావు క్వాష్ పిటిషన్**



**హైదరాబాద్, డిసెంబర్ 4 (ప్రభాత ఉదయం):** పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేయాలంటూ హరీశ్‌రావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. రాజకీయ దురుద్దేశంతో చేసిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారని, ఈ కేసులో పోలీసులు తదుపరి దర్యాప్తు చేపట్టకుండా, అరెస్ట్ చేయకుండా ఆదేశాలు జారీ చేయాలని పిటిషన్‌లో కోరారు. సిద్దిపేటకు చెందిన చక్రధర్ గౌడ్ పంజాగుట్టలోని నాగార్జున సర్కిల్‌లో కార్యాలయం తీసుకొన్నారు. ఆయన ఇచ్చిన ఫిర్యాదు మేరకు పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఈ నెల 1వ తేదీన పోలీసులు 120(బి), 386, 409,506 సెక్షన్ల కింద, అలాగే రెడ్‌విత్ 34, ఐటీ యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో పోలీసులు తప్పుడు కేసు నమోదు చేశారని హరీశ్‌రావు తన పిటిషన్‌లో పేర్కొన్నారు. గత రెండు దశాబ్దాలుగా రాజకీయంగా కీలకంగా వ్యవహరించడంతోపాటు 2014 నుంచి 2023 వరకు రాష్ట్ర ప్రభుత్వంలో కీలక పాత్ర పోషించారని పిటిషనర్ తరపు న్యాయవాది పిటిషన్‌లో పేర్కొన్నారు. రాజకీయ కక్ష్యల కారణంగానే హరీశ్‌రావుపై ఫిర్యాదు చేశారని, పోలీసులు కూడా తగిన సాక్ష్యాధారాలు సేకరించకుండానే ఎఫ్ఐఆర్ నమోదు చేశారని పిటిషన్‌లో పేర్కొన్నారు. పోలీసులు తదుపరి చర్యలు తీసుకోకుండా, అరెస్ట్ చేయకుండా స్టే విధించాలని మధ్యంతర అప్లికేషన్‌లో కోరారు. 2021 మార్చిలో పంజాగుట్ట నాగార్జున సర్కిల్‌లో ఫార్మర్స్ ఫస్ట్ ..మిగతా 2లో

# ములుగు జిల్లాలో భారీ భూకంపం

- ఒక్కసారిగా ఉలిక్కిపడ్డ జనం
- ఇళ్లలో నుంచి బయటకు పరుగులు తీసిన జనం
- కొన్ని సెకన్ల పాటు కంపించిన భూమి
- ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల్లో ప్రకంపనల తీవ్రత
- తెలంగాణలో గడచిన 50ఏళ్లలో ఇదే అతిపెద్ద భూకంపం
- ఏపీ, తెలంగాణలో పలు జిల్లాల్లో కంపించిన భూమి
- మళ్లీ భూకంపం వచ్చే అవకాశం : నిపుణులు




**హైదరాబాద్, డిసెంబర్ 4 (ప్రభాత ఉదయం):** బుధవారం ఉదయం ములుగు జిల్లాలో భూకంపం సంభవించింది. దీని ప్రభావం రెండు తెలుగు రాష్ట్రాలపై పడింది. కొన్ని సెకన్ల పాటు భూమి కంపించింది. ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల్లో ప్రకంపనల తీవ్రత అధికంగా కనిపించింది. కూర్చున్న చోట చాలా మంది వణికిపోయారు. తెలంగాణలోని ఆదిలాబాద్ నుంచి ఇటు ఆంధ్రప్రదేశ్‌లోని గోదావరి జిల్లాల వరకు భూకంప ప్రభావం కనిపించింది. 4 డిసెంబర్ 2024 బుధవారం ఉదయం 7 గంటల 27నిమిషాలకు రిక్టర్ స్కేల్‌పై 5.3 తీవ్రతతో భూకంపం సంభవించింది. వరంగల్‌కు ఈశాన్యంగా 85కిలోమీటర్లు, హైదరాబాద్‌కు ఈశాన్యంగా 218, విజయవాడకు ఉత్తరంగా 212 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉన్నట్లు తెలిపింది. భూమికి 40కిలోమీటర్ల లోతులో భూకంపం సంభవించినట్లు గుర్తించారు. తెలంగాణలో గడచిన 50ఏళ్లలో ఇదే అతిపెద్ద భూకంపం అని చెప్పుకోవచ్చు. హైదరాబాద్‌కు ..మిగతా 2లో

## ఈనెల 6వ తేదీన గవర్నర్, సీఎంలచే ప్రారంభం కానున్న ఇందిరా మహిళా శక్తి బజార్

### ఏర్పాట్లపై శిల్పారామంలో సిఎస్ సమీక్ష



శిల్పారామంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి

హైదరాబాద్, డిసెంబర్ 4(ప్రభాత ఉదయం) ప్రజా పాలన-ప్రజా విజయోత్సవాలలో భాగంగా గురువారం రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శాల్పారామంలో దాదాపు 106 షాపులతో ఇందిరా మహిళా శక్తి నైట్ బజార్ ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో శిల్పా రామంలో ఏర్పాటు చేయనున్నమహిళా శక్తి నైట్ బజార్ ను మంగళవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సందర్శించారు. ఏర్పాట్ల పై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలోని మహిళా స్వయం సహాయక బృందాల ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించడానికై శిల్పారామంలో ..మిగతా 2లో



## వీడిన ఉత్కంఠ..

**మహారాష్ట్ర సీఎంగా దేవేంద్ర ఫడణవీస్**
**అధికారికంగా ప్రకటించిన మహారాష్ట్ర బీజేపీ చీఫ్**
**నేడు సీఎంతో పాటు ఇద్దరు ఉప ముఖ్యమంత్రుల ప్రమాణం**



2

# ఉద్యోగ, ఉపాధి కల్పనే నా ధ్యేయం

**తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి నా ధ్యేయం**
**ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా అభివృద్ధి ఆగదు**
**ఉద్యోగాల ఊసే లేకుండా గత పదేళ్ల కాలంలో పాలన**
**యువకులను రెచ్చగొట్టేలా బీఆర్ఎస్ వ్యవహరిస్తుంది**
**ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే 54 వేలకు పైగా ఉద్యోగాలు**
**యువ వికాసం సభా వేదికపై సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి**
**గ్రూప్-4 అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేత**

**పెద్దపల్లి, డిసెంబర్ 4 (ప్రభాత ఉదయం):** తెలంగాణలో ప్రభుత్వం ఏర్పడిన వెంటనే నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించిన ఘనత తమకే దక్కుతుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పెద్దపల్లిలో బుధవారం ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా యువ వికాసం సభను నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలపై ప్రత్యేక స్టాల్స్ ను సభ వద్ద ఏర్పాటు చేశారు. ఈ స్టాల్స్ లో ఆపరేషన్ గరుడ, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ, డీ.ఈ.ఈ.టి, ..మిగతా 2లో

# లోకసాని పద్మా రెడ్డికి "మిలియనీర్ ఫార్మర్ ఆఫ్ ఇండియా అవార్డు"

## ప్రకటించిన ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్





నల్గొండ(కుంకుడు), డిసెంబర్ 4(ప్రభాత ఉదయం) దేశంలో అత్యుత్తమ రైతులకు, వారి సేవలను గుర్తిస్తూ భారత ప్రభుత్వం ప్రకటించే మిలియనీర్ ఫార్మర్ ఆఫ్ ఇండియా అవార్డు ను నల్గొండ జిల్లా కుంకుడు రైతు లోకసాని పద్మా రెడ్డికి ప్రకటించారు. భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి ఆధ్వర్యంలో ఉత్తమ రైతుగా ఆయనను ఎంపిక చేసినట్టుగా నల్గొండ జిల్లా కంపా సాగర్ లోని కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్తకు సమాచారం అందించారు. త్వరలోనే ఢిల్లీలో జరిగే సభలో ఈ అవార్డును లోకసాని పద్మ రెడ్డి అందుకోనున్నారు. అత్యంత శాస్త్రీయంగా, అధునాతన పద్ధతుల్లో ఉద్యాన పంటలను ప్రత్యేకించి బత్తాయి, నిమ్మ, జామ, పొప్పడి, కుంకుడు తోటల్లో అవలంబిస్తూ అత్యధిక దిగుబడి, నాణ్యతను లోకసాని పద్మారెడ్డి సాధిస్తున్నారు. వీరు చేపడుతున్న సాగు విధానాలను అనేక మంది రైతులకు సిఫార్సు చేస్తున్నారు నిపుణులు. సొంతంగా పద్మా రెడ్డి అభివృద్ధి చేసిన కుంకుడు రకానికి ఇప్పటికే న్యూఢిల్లీలోని ప్రొటెక్షన్ ఆఫ్ ప్లాంట్ వెరైటీస్, ఫార్మర్స్ రైట్స్ కు నివేదించడంకూడా జరిగింది. తక్కువకాలంలో అత్యధిక నాణ్యమైన కుంకుడు దిగుబడి పొందుతూ పలు రాష్ట్రాల రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారు లోకసాని పద్మా రెడ్డి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక, చత్తీస్గఢ్ రైతులు వీరి క్షేత్రాన్ని సందర్శించి ఉద్యాన పంటల సాగులో అనేక మెలకువలు నేర్చుకుంటున్నారు. కుంకుడు మొక్కల నర్సరీని దేశంలోనే మొట్టమొదటిసారిగా ఏర్పాటు చేసి అత్యంత నాణ్యమైన మొక్కల్ని రైతులకు అందిస్తున్నారు పద్మ రెడ్డి. రైతులతోపాటు సహజ వ్యవసాయం, సేంద్రియ వ్యవసాయంలో వీరు అవలంబిస్తున్న పద్ధతులు స్కూల్ విద్యార్థులు, గ్రామీణ యువతకు ఆదర్శనీయం. తన సాగు క్షేత్రంలో అధునాతన పద్ధతులపై తరగతుల ఏర్పాటు చేస్తూ అనేకమంది యువతను, ఉద్యాన సాగు వైపు ఆకట్టుకుంటున్నారు పద్మా రెడ్డి. నాచురల్ ఫామింగ్ లో దేశంలోనే అత్యుత్తమ క్షేత్రాల్లో పద్మా రెడ్డి క్షేత్రం ఒకటి. ఇప్పటికే సహజ కుంకుడు సాగును అవలంబిస్తూ వాటిపై అనేక పరిశోధన చేస్తూ పేటెంట్ కై అప్లై చేశారు. అలాగే స్థానికంగా దొరికే ఆవు మూత్రం, పేడ ఇతర పంట వ్యర్థాలను ఉద్యాన పంటల వ్యర్థాలను వాడుతూ తయారుచేసిన ఎల్పిఆర్ ఆర్గానిక్ లిక్విడ్ మిశ్రమం పేటెంట్ ప్రాసెసింగ్‌లో ఉంది. ఉత్తమ రైతు లోకసాని పద్మా రెడ్డికి ప్రతిష్టాత్మక భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి మిలియనీర్ ఫార్మర్ ఆఫ్ ఇండియా అవార్డు రావడం పట్ల హైదరాబాద్ కేంద్రంగా ఉన్న అటారి డైరెక్టర్ డాక్టర్ ఎన్ . షేక్ మీరా ప్రత్యేకంగా అభినందించారు. పద్మా రెడ్డి సాగు పద్ధతిని రైతులు, యువత పాటించి అత్యధిక నాణ్యత, దిగుబడి పొందుతూ పంట పెట్టుబడి ఖర్చులు తగ్గించుకోవాలని ఈ సందర్భంగా కోరారు. కంపా సాగర్ లోని కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త, హెడ్ శ్రీనివాస్ సైతం పద్మా రెడ్డిని అభినందించారు.

# వీడిన ఉత్కంఠ..

**ముంబయి, డిసెంబర్ 4 (ప్రభాత ఉదయం):** మహారాష్ట్రలో ప్రభుత్వ ఏర్పాటుపై గత కొంతకాలంగా నెలకొన్న ప్రతిష్టంభనకు ఎట్టకేలకు తెరపడింది. మహారాష్ట్ర తదుపరి ముఖ్యమంత్రిగా బీజేపీ సీనియర్ నేత దేవేంద్ర ఫడణవీస్ గురువారం ప్రమాణస్వీకారం చేయనున్నారు. బుధవారం జరిగిన బీజేపీ కోర్ కమిటీ సమావేశంలో మహారాష్ట్ర సీఎంగా ఫడణవీస్ పేరును ఖరారు చేశారు. అనంతరం ముంబయిలోని విధాన్ భవన్‌లో బీజేపీ శాసనసభాపక్ష సమావేశం జరిగింది. ఈ భేటీలో ఫడణవీస్‌ను బీజేపీ ఎమ్మెల్యేలు తమ శాసనసభాపక్ష నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి కేంద్ర పరిశీలకులుగా కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్, గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపాణీ హాజరయ్యారు. బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌తో ఏక్‌నాథ్ శిందే, దేవేంద్ర ఫడణవీస్, అజిత్ పవార్ భేటీ కానున్నారు. గర్నర్‌ను ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాల్సిందిగా కోరనున్నారు. గురువారం ఆజాద్ మైదానంలో ప్రమాణ స్వీకార కార్యక్రమం జరగనుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహా ఎన్‌డీఏ కీలక నేతలు దీనికి హాజరుకానున్నారు. సీఎంగా ఫడణవీస్‌తో పాటు శివసేన నేత ఏక్‌నాథ్ శిందే , ఎన్‌సీపీ నేత అజిత్ పవార్ ఉప ముఖ్యమంత్రులుగా ప్రమాణస్వీకారం చేస్తారని ప్రచారం జరుగుతోంది. దీనిపై ఇంకా అధికారిక ప్రకటన రాలేదు. రానున్న రోజుల్లో మనకు కొన్ని అనుకూల అంశాలతో పాటు ప్రతికూల అంశాలు కూడా ఉంటాయని దేవేంద్ర ఫడణవీస్ తెలిపారు. అయితే రాష్ట్ర, దేశ ప్రయోజనాల కోసం కలిసి పని చేసి అనుకున్న లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు. మహారాష్ట్ర బీజేపీ శాసనసభా పక్ష నేతగా ఎన్నికైన తర్వాత ఫఢ్నవీస్ ఈ మేరకు పేర్కొన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో 288 సీట్లకు గాను బీజేపీ 132 స్థానాల్లో విజయం సాధించింది. ఆ రాష్ట్రంలో బీజేపీ అత్యుత్తమ ప్రదర్శన ఇదే. మహాయుతి కూటమి మొత్తంగా 230 స్థానాలు సొంతం చేసుకుంది. అయితే, ఆ తర్వాత ప్రభుత్వ ఏర్పాటుపై కూటమిలో కొన్నిరోజుల పాటు ప్రతిష్టంభన నెలకొంది. సీఎం ఎంపిక, శాఖల కేటాయింపులపై బీజేపీ, శివసేన, ఎన్సీపీ మధ్య అనేక చర్చలు జరిగాయి. ఎట్టకేలకు ఆ చర్చలు కొలిక్కి వచ్చాయి. మహారాష్ట్ర సీఎంగా ఫడణవీస్ ప్రమాణస్వీకారం చేయనుండటం ఇది మూడోసారి. అంతకుముందు ఫడణవీస్ 2014 నుంచి 2019 వరకు సీఎంగా వ్యవహరించారు. 2019లో రెండోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసినప్పటికీ- నాటి రాజకీయ పరిస్థితుల కారణంగా 5 రోజులకే రాజీనామా చేయాల్సి వచ్చింది. సీఎం పదవి, శాఖల కేటాయింపుపై మహాయుతి కూటమి మధ్య గత కొంతకాలంగా ప్రతిష్టంభన నెలకొంది. ఉప ముఖ్యమంత్రి పదవి తనకు వద్దని, హోంశాఖను కేటాయించాలని శిందే పట్టుబట్టినట్లు వార్తలు వచ్చాయి. ఈ క్రమంలోనే మహారాష్ట్ర పరిస్థితులను పర్యవేక్షించడానికి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీని పరిశీలకులుగా బీజేపీ అధిష్ఠానం నియమించింది. అయితే ఎన్డీఏ నేత రామ్‌దాస్ అథవాలే తాజాగా ఏక్‌నాథ్ శిందేతో చర్చలు జరిపినట్లు సమాచారం. డిప్యూటీ సీఎం పదవికి అంగీకరించాలని ఆయనకు నచ్చజెప్పినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. ఇందుకు శిందే కూడా సుముఖత వ్యక్తంచేసినట్లు తెలుస్తోంది. అంతకుముందు మరోసారి సీఎం పదవిని ఇచ్చేందుకు మహాయుతిలోని బీజేపీ అధిష్ఠానం సుముఖత వ్యక్తం చేయకపోవడంపై శిందే కలత చెందిన మాట వాస్తవమేనని ఆర్‌వలే అన్నారు.



# హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్

మొదటి పేజీ తరువాయి...

హైదరాబాద్ లో నిర్మిస్తోందని తెలంగాణ ప్రభుత్వం తెలిపింది. ఈ ఏడాది అక్టోబర్ 3న జరిగిన గూగుల్ ఫర్ ఇండియా 2024 కాన్క్లేవ్‌లోనే సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు ఆ కంపెనీ ప్రకటించింది. అప్పటి నుంచి జీఎస్‌ఈసీని తమ రాష్ట్రంలోనే నెలకొల్పాలని, గూగుల్ పెట్టుబడులను ఆహ్వానించేందుకు దేశంలోని పలు రాష్ట్రాలు పోటీ పడ్డాయి. కానీ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనలో భాగంగా గూగుల్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు. దాంతో హైదరాబాద్‌లో ఈ అత్యాధునిక సెంటర్ ఏర్పాటుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపింది. ఈ సేఫ్టీ సెంటర్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేసేందుకు గూగుల్ ముందుకు రావటం చాలా ఆనందంగా, గర్వంగా ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గూగుల్ సంస్థతో తెలంగాణ ప్రభుత్వ భాగస్వామ్య ఒప్పందం చేసుకోవటంతో హైదరాబాద్ మరోసారి ప్రపంచంలో మేటీ ఐటీ, ఇన్నోవేషన్ హబ్‌గా అందరి దృష్టిని ఆకర్షిస్తుందన్నారు. గూగుల్ చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ రాయల్ హాన్సెన్ అధ్వర్యంలోని కంపెనీ ప్రతినిధి బృందం బుధవారం జూబ్లీహిల్స్ లోని నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో భేటీ అయ్యారు. డిజిటల్ స్కిల్ డెవలప్‌మెంట్‌లో తెలంగాణ ముందంజలో ఉందని ఈ సందర్భంగా హాన్సెన్ అన్నారు. 'ప్రపంచ వ్యాప్తంగా ఐటీ, ఐటీ ఇంజనీరింగ్ సర్వీసెస్ అభివృద్ధికి హైదరాబాద్ కేంద్రంగా ఉంది. ఇప్పటికే ప్రపంచంలో అయిదు ఫేమస్ టెక్ కంపెనీలు గూగుల్, మైక్రోసాఫ్ట్, అమెజాన్, ఆపిల్, ఫేస్‌బుక్ ఇక్కడే ఉన్నాయి. ఇప్పుడు సేఫ్టీ సెంటర్ ద్వారా స్థాయిలో సైబర్ సేఫ్టీ సమస్యలను వేగంఅ పరిష్కరించే వీలుంటుంది. ఈ సెంటర్ ఏర్పాటుతో వేల సంఖ్యలో ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయని' చెప్పారు. హైదరాబాద్ లో భారతదేశంలోనే మొట్టమొదటి గూగుల్ సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ ను స్థాపించేందుకు సీఎం రేవంత్ రెడ్డిని గూగుల్ సీఐఓ కలిశారు. ఆసియా పసిఫిక్ రీజియన్‌లో టోక్యో తర్వాత ఏర్పాటు చేసే సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ హైదరాబాద్ లో స్థాపించడం గమనార్హం. ఈ సెంటర్ అధునాతన భద్రత, ఆన్లైన్ భద్రత ఉత్పత్తులను అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఇటీవల యూఎస్‌ఏ లోని గూగుల్ ప్రధాన కార్యాలయాన్ని సీఎం రేవంత్ రెడ్డి సందర్శించిన సందర్భంగా అక్కడ గూగుల్ సమస్త ప్రతినిధులతో పలు అంశాలను సీఎం రేవంత్ రెడ్డి చర్చించారు. హైదరాబాద్ నగరంలో జిఎస్‌ఈసిని ఏర్పాటు చేసేందుకు, గూగుల్ ముందుకు రావడం తనకు గర్వంగా ఉందంటూ సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా అన్నారు. గూగుల్ తో జరిగిన ఒప్పందంతో డిజిటల్ భద్రతను మరింత పటిష్టం చేసేందుకు అవకాశం ఉంటుందని, సైబర్ సెక్యూరిటీ కార్యక్రమాలలో హైదరాబాద్ అగ్రగామిగా నిలుస్తుందని సీఎం రేవంత్ అన్నారు. ఈ సందర్భంగా హాన్సెన్ మాట్లాడుతూ.. డిజిటల్ స్కిల్ డెవలప్‌మెంట్‌లో తెలంగాణ ముందంజలో ఉందని అన్నారు. 'ప్రపంచ వ్యాప్తంగా ఐటీ, ఐటీ ఇంజనీరింగ్ సర్వీసెస్ అభివృద్ధికి హైదరాబాద్ కేంద్రంగా ఉంది. ఇప్పటికే ప్రపంచంలో పేరొందిన అయిదు టెక్ కంపెనీలు గూగుల్, మైక్రోసాఫ్ట్, ఆపిల్, అమెజాన్, ఫేస్‌బుక్ ఇక్కడే ఉన్నాయి. ఇప్పుడు సేఫ్టీ సెంటర్ ద్వారా స్థాయిలో సైబర్ సేఫ్టీ సమస్యలను వేగంఅ పరిష్కరించే వీలుంటుందని అభిప్రాయపడ్డారు.

# రాజకీయ దురుద్దేశంతో ఫిర్యాదు

మొదటి పేజీ తరువాయి...

ఫౌండేషన్‌ను ఏర్పాటు చేశానని హరీశ్‌రావుపై ఫిర్యాదు చేసిన గదగోని చక్రధర్‌గౌడ్ చెప్పారు. ఈ నేపథ్యంలో రైతులను సేంద్రీయ వ్యవసాయం వైపునకు మళ్లించే దిశగా ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ఏర్పాటు చేశానని తెలిపారు. గతేడాది కూడా రైతు కుటుంబాలకు చెందిన 150 మంది వితంతులకు రూ.లక్ష చొప్పున నగదును పంపిణీ చేశానని తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యేతో సహా ఏ ఇతర నేతలను ఆహ్వానించలేదని చెప్పారు. ఇలాంటి సేవా కార్యక్రమాలతో తనకు మంచి పేరు వస్తుందనే స్థానిక ఎమ్మెల్యే అప్పటి మంత్రి అయిన హరీశ్‌రావు తనపై కక్ష పెంచుకున్నారని గదగోని చక్రధర్‌గౌడ్ వెల్లడించారు. అప్పటి నుంచి హరీశ్‌రావు, అయన అనుచరుల నుంచి బెదిరింపులు ప్రారంభమయ్యాయని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు ఆపకపోతే చంపేస్తామని బెదిరించారని వివరించారు. ఎన్నికల సమయంలో తనతోపాటు తన కుటుంబసభ్యులు, మిత్రుల కదలికలపై కూడా నిఘా ఉంచారని, తమ ఫోన్లను సైతం ట్యాపింగ్ చేశారని ఫిర్యాదులో వివరించారు.

# ములుగు జిల్లాలో భారీ భూకంపం

మొదటి పేజీ తరువాయి...

300కిలోమీటర్ల దూరంలోని మహరాష్ట్ర లాతూరులో సమీపంలో ఆసాలో 6.2 మాగ్నిట్యూడ్‌తో 1993 లో భారీ భూకంపం వచ్చింది. అప్పట్లో 8 వేల మందికిపైగా చనిపోయారు. గడచిన 30ఏళ్లలో హైదరాబాద్ సమీపంలో ఇదే అతిపెద్ద భూకంపం. 1993 సెప్టెంబర్ 30న తెల్లవారు జామున 3గంటల 55 నిమిషాలకు వచ్చిన భూకంపం చుట్టుపక్కల ప్రాంతాలను వణికించింది. ఇది గత 124 సంవత్సరాలలో హైదరాబాద్ సమీపంలో సంభవించిన అత్యంత బలమైన భూకంపం . గడచిన 31ఏళ్లలో వచ్చిన హైదరాబాద్ సమీపంలో వచ్చిన వాటిలో లాతూర్ భూకంపం అతిపెద్దది. ఇప్పటి వరకు వచ్చిన భూకంపాల తీవ్రత 5.0 లోపే ఉండేది. హైదరాబాద్ నుంచి 300కిలోమీటర్ల పరిధి తీసుకుంటే గడచిన 10ఏళ్లలో 12 భూకంపాలు 4 అంతకంటే ఎక్కువ తీవ్రత ఉన్నవి నమోదయ్యాయి. గడచిన 50ఏళ్లలో ఇవాళే తొలిసారిగా హైదరాబాద్ పరిధిలో 5 తీవ్రతకు మించి భూకంపం వచ్చింది. 2020 ఏప్రిల్ 24 ఆసిఫాబాద్‌లో 4.8తీవ్రతతో భూకంపం సంభవించింది. దాని తర్వాత మహారాష్ట్రకు చెందిన బాస్మత్‌లో 4.6 తీవ్రతో 2024 మార్చిలో భూకంపం సంభవించింది. 57 ఏళ్ల కిందట భద్రాచలంలో అతిపెద్ద భూకంపం వచ్చింది. ఏప్రిల్ 13, 1969 న రాత్రి 9గంటల ప్రాంతంలో వచ్చిన ఈ భూకంప కేంద్రాన్ని భద్రాచలానికి 14.2 కిలోమీటర్ల దూరంలో గుర్తించారు. అయితే 20 కిలోమీటర్ల లోతున రావడంతో ప్రభావం తక్కువగా ఉంది. 1969లో వచ్చిన భూకంపానికి సంబంధించి ప్రాణనష్టం జరిగినట్లుగా గుర్తించలేదు. హైదరాబాద్ మాత్రమే కాదు మొత్తం తెలంగాణ వ్యాప్తంగా తీసుకున్నా భూకంపాల తాకిడి ఎక్కువగానే ఉంది. తెలంగాణలో, తెలంగాణకు 300కిలోమీటర్ల పరిధిలో గడచిన 10ఏళ్లలో 17 భూకంపాలు.. 4 కంటే ఎక్కువ తీవ్రతతో వచ్చాయి. ఇవాళ ములుగులో వచ్చిన భూకంపం 40కిలోమీటర్ల లోతులో రావడం వల్ల తీవ్రత అంతగా తెలియలేదు. ఇది గోదావరి వాయువ్య, ఆగ్నేయ ఫాల్ట్ లైన్స్ పరిధిలో జరిగిందని.. ఈ ప్రాంతంలో భూకంపాల తీవ్రత ఉంటుందని నేషనల్ సెంటర్ ఫర్ సెస్మిలాజీ ఇవాల్టి రిపోర్టులో చెప్పింది. లాతూరు భూకంప కేంద్రం 6కిలోమీటర్ల లోతులో ఉండటం.. మాగ్నిట్యూడ్ కూడా ఎక్కువగా ఉండటం వల్ల దాని ప్రభావం ఎక్కువగా కనిపించింది. ఒక వేళ ఇదే తీవ్రతతో భూమి పై పొరల్లో వస్తే ఇక్కడ కూడా తీవ్రత హెచ్చుగానే ఉండే అవకాశం ఉంటుంది. కాగా భూకంపం... చాలా భయంకరమైన ప్రకృతి విపత్తు. ఇది వచ్చిందంటే చాలు సమస్తాన్ని తుడిచిపెట్టేస్తుంది. భూకంపం తీవ్రతను బట్టి ప్రాణ, ఆస్తి నష్టాలు సంభవిస్తుంటాయి. ఇప్పటివరకు ప్రపంచవ్యాప్తంగా ఈ విలయం వలన ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారు. ఎంతో ఆస్తి నష్టం జరిగింది. ఇక భూకంపం సంభవించిన ప్రాంతాలు కోలుకోవడానికి ఏళ్ల సమయం పడుతుంది. ప్రస్తుతం భూకంపం టర్కీ, సిరియా దేశాలను అతలాకుతలం చేసింది. ఈ రెండు దేశాల్లో ఈ విపత్తు కారణంగా ఇప్పటివరకు 4500 మంది మరణించారు. 14వేల మంది గాయపడ్డారు. మృతుల సంఖ్య ఇంకా పెరగవచ్చనే అంచనాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఆస్తి నష్టం ఎంతో ఇంకా అంచనా వేయలేదు. ఇప్పుడు ప్రపంచమంతా దీని గురించే మాట్లాడుకుంటోంది. ఈ క్రమంలో ఈ భూకంపాలు ఎలా వస్తాయో దీనికి కారణాలేంటో తెలుసుకుందాం. భూమి లోపల అకస్మిక కదలికల కారణంగా భూకంపాలు సంభవిస్తుంటాయి. భూకంపం అనేది భూమి యొక్క క్రస్ట్‌లో అకస్మాత్తుగా విడుదలయ్యే స్ట్రెయిన్ ఎనర్జీ (ఒత్తిడి శక్తి). దీని ఫలితంగా భూమి లోపలి నుంచి బయటకు షేక్ చేసే తరంగాలు ఏర్పడతాయి. క్రస్ట్ లో ఏర్పడే ఒత్తిళ్లు చాలా వరకు రాతి పొర వరకు మాత్రమే వస్తాయి. రాతి పొర వాటిని పైకి రానీయకుండా చేస్తుంది. అయితే రాతి పొరను మించిపోయిన ఒత్తిడి వచ్చినప్పుడు... బలహీన ప్రాంత్షాన్ని టార్గెట్ చేస్తుంది. అప్పుడు భూకంపం ఏర్పడుతుంది. భూకంపం వచ్చినప్పుడు శక్తివంతమైన తరంగాలను విడుదల అవుతాయి. వీటిని సీస్మిక్ తరంగాలు అంటారు.



### ఈనెల 6వ తేదీన గవర్నర్, సీఎంలచే ప్రారంభం కానున్న

# ఇందిరా మహిళా శక్తి బజార్

మొదటి పేజీ తరువాయి...

ఇందిరా మహిళా శక్తి బజార్ల ను ఏర్పాటు చేయాలన్నది ముఖ్యమంత్రి సంకల్పం కావడంతో నైట్ బజార్లో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటి కే స్టాల్ ల ఏర్పాటు ప్రక్రియ పూర్తి కావడంతో వాటిని సీఎస్ పరిశీలించారు. స్టాల్ నిర్వాహకులకు, సందర్శకులకు తాగునీరు, టాయిలెట్స్ వంటి మౌళిక సదుపాయాల ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. నైట్ బజార్ లో లైటింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ నైట్ బజార్ లో స్వయం శక్తి మహిళా సంఘాల చే తయారు చేయబడిన పిండి వంటకాల స్టాల్స్, హస్తకళలకు చెందిన స్టాల్స్, హహిళ లు స్వయంగా తయారు చేసిన పలు ఉత్పత్తులకు చెందిన స్టాల్స్, పలు శాఖలకు సంబంధించిన స్టాల్స్ ఏర్పాటు చేశారు. ప్రారంబోత్సవానికి గవర్నర్, ముఖ్యమంత్రి తో పాటు పలువురు ప్రముఖులు, మహిళలలు, సందర్శకులు పెద్ద సంఖ్యలో పాల్గొననున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎలాంటి లోపాలు లేకుండా ఏర్పాట్లు చేయాలని సీ ఎస్ ఆదేశించారు. ఈ పర్యటనలో పంచాయతీ రాజనశాఖ కమీషనర్ లోకేష్ కుమార్ , సెర్ప్ సీఈఓ దివ్యా దేవరాజన్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఉద్యోగ, ఉపాధి కల్పనే నా ధ్యేయం

మొదటి పేజీ తరువాయి...

ఏ.ఎల్.ఈ.ఏ.పి, టాస్క్, ఎన్.ఎస్.ఐ.సి, న్యాక్, టామ్ కామ్, యువజన క్రీడ శాఖ, సింగరేణి సంస్థ ద్వారా కూడా స్టాల్ ఏర్పాటు చేయగా, ముఖ్య మంత్రి పరిశీలించారు. అలాగే రూ. 1024 కోట్ల 90 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు సీఎం. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని ఎందరో నిరుద్యోగులు పోరాటం చేసి సాధించుకున్నారని, వారి ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని అవకాశాలను నిరుద్యోగులకు చేరువ చేస్తుందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే 54 వేలకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించామని, అలాగే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేసి యువకుల్లో వృత్తి నైపుణ్యతను పెంపొందించే చర్యలకు శ్రీకారం చుట్టామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల కాలంలో, ఉద్యోగాల ఊసే లేకుండా పరిపాలించిందని, తాము ఉద్యోగాలు ఇస్తుంటే యువకులను రెచ్చగొట్టేలా బీఆర్ఎస్ వ్యవహరించిందన్నారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి తన ధ్యేయమని, సంక్షేమ పథకాలను అమలు చేస్తూ.. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. సోషల్ మీడియాలో తమ ప్రభుత్వంపై ఎన్నో దుష్ప్రచారాలు సాగిస్తున్నారని, తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకం వాటికి సమాధానమన్నారు. ఈ కార్యక్రమంలోనే గ్రూప్-4 ద్వారా ఎంపికైన అభ్యర్థులకు యువ వికాసం సభా వేదికపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియామక పత్రాలు అందజేశారు. కాంగ్రెస్ పాలనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, పదేళ్ల పాలనను.. ఏడాది పాలనను పోల్చి చూడాలని విజ్ఞప్తి చేస్తున్నామని సీఎం రేవంత్ కోరారు. ప్రతిపక్షాల చేస్తున్న విష ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోనే అత్యధికంగా వడ్లు పండిస్తున్న జిల్లా పెద్దపల్లి అని అన్నారు. ఏడాదిలో 55 వేల ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. మోదీ సీఎం, పీఎంగా ఉంటూ గుజరాత్‌లో ఏడాదిలో 55 వేల ఉద్యోగాలు ఇచ్చారా అని ప్రశ్నించారు. ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నియామక పత్రాలు ఇచ్చామని అన్నారు. ఉద్యోగాలపై మాట్లాడాలని మోదీ, కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌కు సవాల్ విసిరారు. వడ్లు పండించమని చెప్పామని, అందుకే మద్దతు ధర, బోనస్ ఇస్తున్నామని చెప్పారు. చాలా ఏళ్ల తర్వాత ఆడబిడ్డల కళ్లలో సంతోషం చూశానని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేస్తామని పేర్కొన్నారు. కోటి మంది ఆడబిడ్డలు ఓటేస్తే మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సీఎం వెంట ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంఛార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఐటి పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు హర్కర వేణుగోపాల్, ప్రభుత్వ విప్ లు ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లు రాష్ట్ర స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.


## ఏపీ సీఎం చంద్రబాబును తన కుమారుడు డాక్టర్ మ్యాడం రాహుల్, డాక్టర్ గీతిక ప్రతిమల పెళ్లి వేడుకలకు ఆహ్వానించిన టీటీడీపీ అధికార ప్రతినిధి రామేశ్వరరావు



ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు తన కుమారుడు డాక్టర్ రాహుల్ వివాహానికి ఆహ్వానిస్తున్న టీటీడీపీ అధికార ప్రతినిధి మ్యాడమ్ రామేశ్వరరావు



రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు వివాహ ఆహ్వాన పత్రాన్ని అందజేస్తున్న రామేశ్వరరావు



తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు తన కుమారుడు డాక్టర్ రాహుల్ వివాహ ఆహ్వాన పత్రాన్ని అందజేస్తున్న రామేశ్వరరావు



ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగకు ఆహ్వాన పత్రం అందజేస్తున్న రామేశ్వరరావు

రాజేంద్రనగర్, డిసెంబర్ 4(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని హైదర్గూడకు చెందిన తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మ్యాడమ్ రామేశ్వరరావు ద్వితీయ కుమారుడు డాక్టర్ రాహుల్ వివాహం ఈనెల 11వ తేదీన శంషాబాద్ లోని మల్లికా కన్వెన్షన్ లో జరగనుంది. మ్యాడం రామేశ్వర్ రావు ,కళాశ్రీ దంపతుల ద్వితీయ పుత్రుడు డాక్టర్ మ్యాడం రాహుల్ కళ్యాణం తోట ప్రసాద్ పద్మజ రాణి దంపతుల పుత్రిక డాక్టర్ గీతిక ప్రతిమ తో జరుగనున్న ఈ కళ్యాణోత్సవానికి ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు, తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగల కు రామేశ్వరరావు వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు.




సదస్సులో మాట్లాడుతున్న కో ఆపరేటివ్ సొసైటీస్ అడిషనల్ రిజిస్టర్ జి శ్రీనివాస్ రావు

## సహకార రంగంలో పనిచేస్తున్న అధికారులకు చట్టాలపై పూర్తి స్థాయి అవగాహన కలిగి ఉండాలి

బుద్వేల్, డిసెంబరు 4 (ప్రభాత ఉదయం) సహకార సంఘాల పటిష్టతలో సుపరిపాలన, జవాబుదారీతనం కీలకమని తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ సొసైటీస్ అడిషనర్ రిజిస్ట్రార్ జి.శ్రీనివాసరావు అన్నారు. రాజేంద్రనగర్ లోని సహకార నిర్వాహణ సంస్థ (ఐసీఎం) లో భారత ప్రభుత్వ సహకార శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల సహకార శాఖ అధికారులు, జిల్లా సహకార అడిట్ ఆఫీసర్లకు చట్టబద్ధమైన, పాక్షిక న్యాయపరమైన విధులపై ఒక రోజు సదస్సు నిర్వహించారు. సహకార రంగంలో పనిచేస్తున్న అదికారులకు చట్టాలపై పూర్తి స్థాయి అవగాహన ఉండాలన్నారు. సదస్సును ప్రారంభించిన హై కోర్టు సీనియర్ న్యాయవాది రాజేశ్వర్ రావు మాట్లాడుతూ, సహకార సంఘాలలో ఎలాంటి సమస్యలు వచ్చినా. వాటిని పరిష్కరించడానికి అధికారులకు పూర్తి అవగాహన ఉం డాలన్నారు. కో ఆపరేటివ్ ట్రిబ్యునల్ జిల్లా విశ్రాంత న్యాయమూర్తి బిఎస్ తాజ్ జీవన్ కుమార్, సీనియర్ న్యాయవాది ఎం.వెంకట్ దివాకర్ లు మాట్లాడుతూ విధి నిర్వాహణలో అధికారులు పూర్తి సమాచారంతో ఉం డాలన్నారు. లీగల్ శిక్షణలు, ప్రత్యేక లీగల్ సెల్స్, రికార్డులను బలోపేతం చేయడం. డాక్యుమెంటేషన్, సమయ పాలనకు కట్టుబడి ఉండటం చేయాలన్నారు. ఐసీఎం డైరెక్టర్ డాక్టర్ గణేశన్ మాట్లాడుతూ, సహకార శాఖ అదేశాలకనుగుణంగా రాజేంద్రనినగర్ లోని ఐసీఎం లో ఒక రోజు రాష్ట్ర స్థాయి సహకార సదస్సును నిర్వహించడం జరిగిందన్నారు. వర్క్ షాప్ కో ఆర్డినేటర్ డాక్టర్ ఎన్ఎల్ఎన్ టి శ్రీనివాస్ మాట్లాడుతూ, సహకార చట్టాల అమలు గురించి ఆ శాఖలో పనిచేస్తున్న అధికారులకు పలు సూచనలు సలహాలు హై కోర్టు న్యాయమూర్తులు, విశ్రాంత జడీల ఆధ్వర్యంలో తెలియజేయడం జరిగిందన్నారు.





తమిళనాడుకు చేరుకున్న బాబుల్ రెడ్డి నగర్ కు చెందిన పాదయాత్ర చేస్తున్న అయ్యప్ప స్వాములు

## తమిళనాడు దుండిగల్ చేరుకున్న బాబుల్ రెడ్డి నగర్ చెందిన స్వాములు

రాజేంద్రనగర్, డిసెంబర్ 4(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్కు చెందిన అయ్యప్ప స్వామి మాల ధార స్వాములు చివరికి పాదయాత్ర ద్వారా బయలుదేరారు. బుధవారం కాటేదాన్ అయ్యప్ప దేవాలయం నుండి శబరిమలై మహా పాదయాత్ర చేస్తున్న అయ్యప్ప స్వాములను 32వ రోజు బుధవారం తమిళనాడు దుండిగల్ చేరుకున్నారు. స్వాములను బాబుల్ రెడ్డి నగర్ వాసులు సోమ శ్రీనివాస్ గుప్తా , ఓరుగంటి మల్లేష్ గుప్తా , పల్లపు జగన్ , ఒరల్ల రాజు శేఖర్ స్వాముల యోగ క్షేమలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్వాములు చివరికి బయలుదేరి వెళ్లారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా శ్రీసుదర్శన హెూమం నిర్వహించిన నాయకులు

మల్కాజ్గిరి, డిసెంబర్ 4(ప్రభాత ఉదయం) కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ఆ పార్టీ నాయకులు శ్రీ సుదర్శన హెూమం చేపట్టారు. బుధవారం ప్రభుత్వ ఆదేశాల మేరకు దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం లో శ్రీ సుదర్శన హెూమం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.



శ్రీ సుదర్శన హెూమం నిర్వహిస్తున్న నాయకులు



దేవాదాయ శాఖ కమిషనర్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేస్తున్న కె .ఉమామహేశ్వరి రెడ్డి తదితరులు

## అత్తాపూర్ రాంబాగ్ దేవాలయ భూములను కాపాడాలి

బుద్వేల్, డిసెంబరు4(ప్రభాత ఉదయం) : అత్తాపూర్ లో ఉన్న 52 .23 ఎకరాల దేవాదాయ భూములను కాపాడాలని బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర నాయకురాలు, రాంబాగ్ శ్రీ దుర్గామాత దేవాలయ కమిటీ సభ్యురాలు కె. ఉమా మహేశ్వరీరెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆమె అత్తాపూర్ లోని వానరసేన నాయకులతో కలసి బుధవారం నగరంలోని దేవాదాయ శాఖ కమిషనర్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్త ంగా ఉన్న దేవాదాయ భూములను కాపాడాలని, అదే సమయంలో అత్తాపూర్ లో ఉన్న దేవాలయ భూములను కాపాడలన్నారు. రాంబాగ్ లోని శ్రీ రామచంద్ర స్వామీ దేవాలయ భూములు. శ్రీ అనంత పద్మనాభ స్వామీ దేవాలయం భూములు, సూర్య చంద్రుల దేవాలయ భూములు ఎన్ని ఉన్నాయో.. వాటి పురాతన రికార్డు లు తీసి పరిరక్షించాల్సిన అవసరం ఉం దన్నారు. దేవాలయాలను అనుకుని ప్రైవేటు వ్యక్తులకు భూములు ఎలా ఉంటాయన్నారు. హైడ్రా కమిషనర్ లాంటి అదికారులు దేవాదాయ శాఖ భూముల రక్షణ కోసం నియమిం చాలన్నారు. నిరసన తెలిపిన వారిలో రామ భక్తులు బీస పెంటయ్య తదితరులు ఉన్నారు.

## రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా అత్తాపూర్‌కు చెందిన కొండకళ్ళ నాగేందర్ రెడ్డి


బుద్వేల్, డిసెంబరు 4(ప్రభాత ఉదయం): ఇండియన్ నేషనల్ యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా కొండకల్ల నాగేందర్ రెడ్డి ఎన్నికయ్యారు. ఆయనకు 20515 ఓట్లు రాగా 4875 భారీ మెజార్టీతో ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో ఆయన గెలుపు కోసం కృషి చేసిన అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భం గా నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ, 15 సంవత్సరాలుగా పార్టీకి నిరంతరం క్రమశిక్షణ గల కార్యకర్తల పనిచేస్తున్న నాకు ఇచ్చిన ఈ అవకాశానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకి యువజన కాంగ్రెస్ నాయకులకి, నా స్నేహి తులకి, అన్నలకి, తమ్ముళ్ళకి, నాతో కలిసి నడిచిన ప్రతి ఒక్కరికి ఇవే నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను



కొండకళ్ల నాగేందర్ రెడ్డి

## కేటీదొడ్డి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా మల్లేష్ గౌడ్

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 4(ప్రభాత ఉదయం)బుధవారం వెల్లువడిన తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఎన్నికల ఫలితాలలో కేటిదొడ్డి మండలాధ్యక్షులుగా మల్లేష్ గౌడ్ విజయం సాధించాడు. మండలాధ్యక్షుడి రేసులో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆదేశానుసారం కేటీదొడ్డి మండలం అధ్యక్షులుగా పోటీ చేసిన మల్లేష్ గౌడ్ ప్రత్యర్థిపై 95 ఓట్లతో విజయం సాధించాడు. తనపై నమ్మకం ఉంచి ఓట్లు వేసి గెలిపించిన వారికి అన్ని విధాలుగా అండగా ఉ ంటానని తెలిపారు.






కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖా మంత్రి అనుప్రియ పటేల్ చేతుల మీదుగా అవార్డు తీసుకుంటున్న నార్మ్ డైరెక్టర్ డాక్టర్ సీ హెచ్ శ్రీనివాస రావు

## నార్మ్ డైరెక్టర్ డాక్టర్ సీహెచ్ శ్రీనివాసరావుకు జాతీయ స్థాయిలో రెండు అవార్డులు

బుద్వేల్, డిసెంబరు (ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ లో గల నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్మెంట్ (నార్మ్) డైరెక్టర్ డాక్టర్ సీహెచ్ శ్రీనివాసరావుకు జాతీయ స్థాయిలో రెండు అవార్డులు లభించాయి. న్యూ ఢిల్లీలో ఫర్టిలైజర్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన సుస్థిరమైన ఎరువులు, వ్యవసాయం అనే సదస్సులో కేంద్ర ఎరువులు, రసాయనశాఖ మంత్రి ఆనుప్రియ పటేల్ నుంచి డాక్టర్ శ్రీనివాసరావు 6. అవార్డులు అందుకున్నారు. సాయిల్ సైన్స్లో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు కోరమండల్ ప్లాం ట్ న్యూట్రిషన్ అవార్డు రాగా, భారతదేశంలో స్థిరమైన వ్యవసాయం, వాతావరణ చర్య కోసం ఆర్గానో మినరల్ ఫైర్టిలైజర్స్ అనే తన పరిశోదనా పత్రానికి వ్యవసాయ శాస్త్రాల విభాగంలో వీరు మోరార్జీ మెమోరియల్ అవార్డు ను. అందుకున్నారు. జాతీయ స్థాయిలో రెండు ఆవార్డులు అందుకున్న నార్మ్ డైరెక్టర్ డాక్టర్ సీహెచ్ శ్రీనివాసరావుకు సంస్థ ఉన్నతాధికారులు, శాస్త్రవేత్తలు, ఉద్యోగులు, కార్మికులు, విద్యార్థులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## గ్రూప్ -4 పరీక్షల్లో ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేత




అభ్యర్థులు వెళుతున్న బస్సుకు జండా ఊపి ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు



నియామక పత్రాలు అందుకోవటానికి బస్సులో వెళ్తున్న గద్వాల జిల్లా గ్రూప్ 4 అభ్యర్థులు

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 4(ప్రభాత ఉదయం) జిల్లాలో టీజీపీఎస్సీ గ్రూప్ -4 పరీక్షల్లో ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేస్తున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు తెలిపారు. బుధవారం ఐ.డి.ఓ.సి ఆవరణలో ఏర్పాటు చేసిన బస్సులను అదనపు కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన- ప్రజా విజయోత్సవ వేడుకల్లో భాగంగా పెద్దపల్లిలో జరిగే యువ వికాసం కార్యక్రమానికి గ్రూప్- 4 కు ఎంపికైన అభ్యర్థులు హాజరవుతున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా జిల్లా నుండి ఎంపికైన 98 మంది గ్రూప్-4 అభ్యర్థులకు నియామక పత్రాలను అందజేస్తారని తెలిపారు. జిల్లా ఐ.డి.ఓ.సి నుండి ఉదయం మూడు (3) ప్రత్యేక బస్సుల్లో అందరినీ పెద్దపల్లికి తీసుకెళ్తున్నారని తెలిపారు. ప్రయాణ సమయంలో అభ్యర్థులకు భోజనం, త్రాగునీటి వంటి అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎ.ఓ. వీర భద్రప్ప, ఎస్సి కార్పొరేషన్ ఈడి రమేష్ బాబు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ప్రభాత ఉదయం

# శంషాబాద్ విద్యుత్ సబ్ డివిజన్ ఏడిఈగా రమేష్


శంషాబాద్ నూతన విద్యుత్ ఏ డి ఈ రమేష్ కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న ఏఈలు షేక్ బాషా, సురేష్ రెడ్డి లు


శంషాబాద్ విద్యుత్ ఏడిఈ గా పదవి బాధ్యతలు స్వీకరించిన రమేష్


శంషాబాద్ నూతన ఏడిఈ రమేష్ , బదిలీ అయిన ఏ డి ఈ శ్రీనివాస్ ను సన్మానించిన కాంట్రాక్టర్ వాసుదేవరెడ్డి

### జీడిమెట్ల లైన్స్ బదిలీ అయిన ప్రస్తుత శ్రీనివాస్

శంషాబాద్, డిసెంబర్ 4(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ విద్యుత్ డివిజన్ పరిధిలోని శంషాబాద్ విద్యుత్ సబ్ డివిజన్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ గా రమేష్ బదిలీపై వచ్చారు. బుధవారం బదిలీపై వచ్చిన రమేష్ కు ఇక్కడ ఏడీఈ గా పనిచేసిన శ్రీనివాస్ పదవి బాధ్యతలు అప్పజెప్పారు. పదవి బాధ్యతలు స్వీకరించిన నూతన ఏ డి ఈ రమేష్, బదిలీ అయిన శ్రీనివాసులను శంషాబాద్ అసిస్టెంట్ ఇంజనీర్ షేక్ బాషా, షాపూర్ విద్యుత్ సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ సురేష్ రెడ్డి, సబ్ ఇంజనీర్ మధుసూదన్ రెడ్డి, కాంట్రాక్టర్ వాసుదేవ రెడ్డిలు సన్మానించారు. బదిలీ అయిన ఏడిఈ శ్రీనివాసను రాజేంద్రనగర్ విద్యుత్ ఉద్యోగుల 1104 సంఘం డివిజన్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్, వర్కింగ్ ప్రెసిడెంట్ డి శ్రీనివాస్, అడిషనల్ సెక్రెటరీ డి రమణ, సభ్యులు సన్మానించారు. ఈ సందర్భంగా నూతన ఏ డి ఈ రమేష్ మాట్లాడుతూ... సబ్ డివిజన్ పరిధిలో పనిచేస్తున్న అధికారులు, విద్యుత్ సిబ్బంది, ప్రజా ప్రతినిధుల సహకారంతో మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానన్నారు. ఇక్కడ ఏ డి ఈ గా పనిచేసిన శ్రీనివాస్ మాట్లాడుతూ... తాను శంషాబాద్ సబ్ డివిజన్లో పనిచేసిన కాలంలో విధినిర్వాణలో ఎంతో సంతృప్తిని ఇచ్చిందన్నారు. శాఖ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, ప్రజల సహకారంతో విధి నిర్వహణలో ఎంతో బాధ్యతాయుతంగా సేవలు చేశానన్నారు. తనకు సహకరించిన అధికారులు, సిబ్బంది , ప్రజా ప్రతినిధులకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.


బదిలీ అయిన ఏడీఈ శ్రీనివాసులు సన్మానించిన రాజేంద్రనగర్ విద్యుత్ డివిజన్ 1104 ఉద్యోగ సంఘం కార్యదర్శి అజీమ్


సిసి రోడ్డు పనులను ప్రారంభిస్తున్న కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి

# కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటా

### కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్, డిసెంబర్ 04 (ప్రభాత ఉదయం) కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటూ వారి సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు ఆహర్నిశలు కృషి చేస్తానని కుత్బుల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కొలన్ హనుమంత్ రెడ్డి అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 డివిజన్ జీడిమెట్ల పరిధిలోని జైరామ్ నగర్ లో సీసీ రోడ్ పూర్తిగా పాడువటంతో బస్తి వాసులు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో బస్తి వాసులు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని గత నెల సంప్రదించారు. వారి సమ్యసపై వెంటనే స్పందించి ఇంచార్జి మంత్రి శ్రీధర్ బాబు సొంత నిధుల ద్వారా సిసి రోడ్ మంజూరు చేయించి సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. అనంతరం నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని బస్తి వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పన్యాల శ్రవణ్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, డీసీసీ ఉపాధ్యక్షులు శ్రవణ్ కుమార్ ముదిరాజ్, డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రంగయ్య , మధుసూదన్ రెడ్డి, నర్సింగ్ రావు, సతీష్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు బేకు .పవని, సుజాత యాదవ్, లక్ష్మి, నాగమణి, భవాని, లక్ష్మి యాదవ్ , రేణుక, అశ్విని, యువజన కాంగ్రెస్ నాయకులు అనిల్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

# ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తాం: ఎమ్మెల్యే జీఎంఆర్

కొత్తకోట, డిసెంబర్ 4(ప్రభాత ఉదయం) ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ దశనవారీగా విధిగా నెరవేరుస్తామని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. బుధవారం కొత్తకోట మండలంలో ని మండల ప్రజా పరిషత్ ఆవరణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా పాల్గొని 82 మందికి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, లబ్ధిదారుల కు చెక్కుల పంపిణీ చేశారు .. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్నామని అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత కరెంటు, 500 రూపాయలకే సిలిండర్ ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఇండ్లు లేని నిరుపేద కుటుంబాలకు ఐదో తారీకు నుండి ఇందిరమ్మ ఇండ్లు యాప్ ను ప్రారంభిస్తున్నామని అన్నారు.గత పాలకులు 10 సంవత్సరాల కాలంలో రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని చేసిన అప్పులకు వడ్డీలు కడుతున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరుద్యోగులకు 50 వేల ఉద్యోగాలు ఇచ్చారన్నారు. ఏడాది కాలంలో ఆర్థిక వ్యవస్థను చక్కబెట్టుకుంటూ అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నామని ఇచ్చిన హామీలన్నీ తప్పకుండా అమలు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట మండల తహసిల్దార్ వెంకటేశ్వర్లు, మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్, సి డి సి చైర్మన్ గొల్ల బాబు, మాజీ జెడ్పిటిసి డాక్టర్ పీజే బాబు, కృష్ణారెడ్డి,బీచుపల్లి యాదవ్, మేస్త్రి శ్రీనివాసులు,నరేందర్ రెడ్డి, వేముల శ్రీనివాసరెడ్డి, శేఖర్ రెడ్డి, కృపాకర్ రెడ్డి, లతీఫ్, మిషేక్, సలీం ఖాన్,సుభాష్,భాస్కర్, సంద వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ గద్వాల్ అసెంబ్లీ అధ్యక్షుడిగా కుర్వ సురేష్



గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 4(ప్రభాత ఉదయం) తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఎన్నికలలో జోగులాంబ గద్వాల అసెంబ్లి అధ్యక్ష ఎన్నికల్లో గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆశీస్సులతో యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డి ప్యానల్ తరపున యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడిగా కుర్వ .సురేష్ పోటీ చేయగా ఇతనికి 8200 ఓట్లు పోలింగ్ కాగా 3545 ఓట్లు చెల్లుబాటు కావడంతో ప్రత్యర్థి అభ్యర్థిపై కుర్వ .సురేష్ గద్వాల్ అసెంబ్లీ అధ్యక్షుడిగా ఘన విజయం సాధించాడు....దీంతో సురేష్ మాట్లాడుతూ... తనపై నమ్మకం వుంచి తన గెలుపు కోసం కృషి చేసిన గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ గద్వాల యువజన కాంగ్రెస్ ఎన్నికలలో ఓట్లు వేసిన,వేయించిన ప్రతి ఒకరికి రుణపడి ఉంటా...నాపై పెట్టిన భాధ్యతలను ప్రజలందరికీ ఉపయోగపడే విధంగా కృషి చేస్తానన్నారు

# యువజన కాంగ్రెస్ గద్వాల జిల్లా అధ్యక్షుడిగా ఆర్.తిరుమలేష్



గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 4(ప్రభాత ఉదయం) తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఎన్నికలలో జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులుగా ఆర్.తిరుమలేష్ ఎన్నికయ్యారు. జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుని రేసులో ఇద్దరు అభ్యర్థులు బరిలో నిలిచారు. యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, మండలాల అధ్యక్షులు బుధవారం వెలువడాయి. జిల్లా అధ్యక్ష ఎన్నికల్లో జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య,అలంపూర్ మాజీ ఎమ్మెల్యే, చత్తీస్‌గఢ్ రాష్ట్ర ఇంచార్జి సంపత్ కుమార్ ఆశీస్సులతో యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డి ప్యానల్ తరపున యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడిగా ఆర్.తిరుమలేష్ పోటీ చేయగా ఇతనికి 14,000 ఓట్లు పోలింగ్ కాగా 8,942 ఓట్లు చెల్లుబాటు కావడంతో ప్రత్యర్థి అభ్యర్థిపై ఆర్.తిరుమలేష్ జిల్లా అధ్యక్షుడిగా ఘన విజయం సాధించాడు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు తిరుమలేష్ మాట్లాడుతూ తనపై నమ్మకం వుంచి తన గెలుపు కోసం కృషి చేసిన జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్,యువజన కాంగ్రెస్ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు శివసేన రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షుడు దీపక్ ప్రజ్ఞలకు, యువజన కాంగ్రెస్ ఎన్నికలలో ఓట్లు వేసిన,వేయించిన ప్రతి ఒకరికి రుణపడి ఉంటానని తెలిపారు. నాపై పెట్టిన భాధ్యతలను ప్రజలందరికీ ఉపయోగపడే విధంగా కృషి చేస్తానన్నారు.



# జగద్గిరిగుట్టలో ఘనంగా కాంగ్రెస్ ప్రజా పాలన విజయోత్సవ సంబరాలు

### పారిశుద్ధ్య కార్మికులకు చీరలు నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్,డిసెంబర్ 4 (ప్రభాత ఉదయం) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, కాంగ్రెస్ ప్రజాపాలన విజయోత్సవాల సంబరాలలో భాగంగా జగద్గిరిగుట్ట డివిజన్ జగద్గిరిగుట్ట బస్సు స్టాప్ పరిధిలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన విజయోత్సవాలకు తెలంగాణ ప్రజాపాలన విజయోత్సవాల సంబరాల కో-ఆర్డినేటర్ ఇంచార్జి డా. పన్యాల శ్రవణ్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి ముఖ్య అతిథులుగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులకు చీరలు, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వరమ్మ, డివిజన్ అధ్యక్షులు గణేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఐలయ్య, నరేందర్ రెడ్డి, రవి, శ్రీనివాస్ చారీ, బూచి రెడ్డి, పిల్లి ఆంజనేయులు, వేణు గౌడ్, భరత్, ఆర్ .కే, రామకృష్ణ, అఖిల్, రత్నేశ్వర్, రాంబాబు, మహిళ కాంగ్రెస్ నాయకురాలు స్వాతి, అనిత రెడ్డి, సన తదితరులు పాల్గొన్నారు.

# జల్లాపురం ఆర్టీఏ బార్డర్ చెక్‌పోస్టుపై ఏసీబీ మెరుపు దాడులు



నిర్మానుష్యంగా ఆర్టిఏ చెక్ పోస్ట్

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 4(ప్రభాత ఉదయం)తెలంగాణలోని పలు ఆర్టీఏ చెక్‌పోస్టుల్లో ఏసీబీ అధికారులు బుధవారం మెరుపు దాడులు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పలు చెక్‌పోస్టుల్లో 7 ఏసీబీ బృందాలు సోదాలు నిర్వహించాయి. లెక్కలు చూపని నగదును ఏసీబీ అధికారుల బృందాలు సీజ్ చేశాయి. (నల్గొండ) విష్ణుపురం చెక్‌పోస్టులో రూ. 86,600, భోరజ్(ఆదిలాబాద్) చెక్‌పోస్టులో రూ. 62,500, గద్వాల్ జిల్లా జల్లాపురం బార్డర్ చెక్‌పోస్టులో రూ. 29,200 సీజ్ చేసినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. ఈ చెక్‌పోస్టుల్లో అవినీతికి పాల్పడుతున్న అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఏసీబీ అధికారులు ప్రకటన వడుదల చేశారు. ఎవరైన లంచం అడిగితే టోల్‌ఫ్రీ నంబర్ 1064కు కాల్ చేయాలని, ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ప్రజలకు సూచించారు. గద్వాల జిల్లా జాతీయరహదారిపై ఉన్న జల్లాపురం బార్డర్ చెక్ పోస్టు పై ఏసిబి అధికారులు దాడులు నిర్వహించి లెక్కలు చూపని రూ. రూ.29,200 నగదును ఏసీబీ అధికారుల బృందాలు సీజ్ చేశాయి ఎంవీఐ వేహికిల్ ఇన్స్పెక్టర్లు రమేష్, అమృత వర్షిణి, కానిస్టేబుల్ వెంకట్ రెడ్డి, హెూంగార్డు గోవింద్ లపై కేసు నమోదు చేసినట్లు ఏసిబి అధికారులు తెలిపారు.


వైద్య, ఆరోగ్యశాఖ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ సంతోష్

# వైద్య సేవల మెరుగుదలతో పాటు విద్యార్థుల విద్య స్థాయిని పెంపొందించేందుకు కృషి చేయాలి: కలెక్టర్ సంతోష్

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 4(ప్రభాత ఉదయం)వైద్య సేవల మెరుగుదలతో పాటు విద్యార్థుల విద్యా స్థాయిని పెంపొందించేందుకు వైద్యులు, మెడికల్ కళాశాల ప్రొఫెసర్లు, ఆసుపత్రి సిబ్బంది సమిష్టిగా పని చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అన్నారు. బుధవారం ఐ.డి.ఓ.సి కాన్ఫరెన్స్ హాల్ నందు వైద్య సేవల మెరుగుదల, జిల్లా వైద్య కళాశాల అభివృద్ధిపై వైద్య శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్యులు తమ విధులు... సక్రమంగా నిర్వహించి, హాజరును పక్కాగా పాటించాలని సూచించారు. ప్రతి శాఖలో ఉన్న సౌకర్యాలు, పరికరాలు, సిబ్బంది వివరాలను హెడ్స్ ఆఫ్ డిపార్ట్‌మెంట్స్ నుండి తెలుసుకొని, వాటి నిర్వహణపై పూర్తి బాధ్యత తీసుకోవాలని అన్నారు. మెడికల్ కళాశాలలో ప్రొఫెసర్ ల కొరతపై ప్రస్తావిస్తూ త్వరలో నోటిఫికేషన్ విడుదల చేసి ఖాళీలను భర్తీ చేస్తామని అన్నారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వైద్య సేవలు, విద్యార్థుల శిక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. వైద్య కళాశాలలో పెండింగ్లో ఉన్న చిన్న చిన్న నిర్మాణపు పనులు అన్నింటిని వెంటనే పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులకు ఆదేశించారు. ప్రజలు ఇతర జిల్లాల్లోని ఆసుపత్రులకు, ముఖ్యంగా కర్నూలు ఆసుపత్రికి రిఫర్ చేయకుండా అన్ని రకాల వైద్య సేవలను గద్వాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలోనే అందించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా ప్రజారోగ్యం - కుటుంబ సంక్షేమం అను కరదీపకను జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి సిద్ధప్ప, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ పార్వతమ్మ, ఆసుపత్రి సూపరిడెంట్ వినోద్ కుమార్, ఇరిగేషన్ ఎ.ఈ రహీముద్దీన్, ప్రొఫెసర్లు, వైద్యులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అడవులు సంరక్షణ ధ్యేయంగా అటవీ సిబ్బంది పని చేయాలి: ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి


అటవీశాఖ కార్యాలయం ఆవరణలో మొక్క నటుతున్న ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి


కార్యాలయం ఆవరణలో నిర్మించిన అటవీశాఖ క్వార్టర్స్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి

గద్వాల టౌన్, డిసెంబర్ 4(ప్రభాత ఉదయం)గద్వాలలో నూతనంగా నిర్మించిన ఫారెస్ట్ రేంజ్ రెసిడెన్షియల్ కోటర్స్ నూతన భవనాన్ని బుధవారం గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఉన్న అడవిని కాపాడుకోవడమే ప్రతి ఒక్కరి లక్ష్యమని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. అడవుల సంరక్షణ ధ్యేయంగా అటవీ సిబ్బంది పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ సుభాన్, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పర్వేజ్ అహ్మద్, ఎఫ్ ఎస్ఓ మన్యం,శ్వేత, రాష్ట్ర వినియోగదారుల ఫోరం మాజీ చైర్మన్ గట్టు తిమ్మప్ప, ఉమ్మడి జిల్లా జడ్పీ మాజీ చైర్మన్ బండారి భాస్కర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి జి వేణుగోపాల్, రమేష్ నాయుడు, సత్యం రెడ్డి, మాజీ ఎంపీపీ విజయ్, మాజీ జెడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి రాజశేఖర్, మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్ కౌన్సిలర్స్ మురళి నాగిరెడ్డి, దౌలు ,నరహరి గౌడ్, పూడూరు కృష్ణ, శ్రీను, రామకృష్ణ శెట్టి నాయకులు గోవిందు, ధర్మ నాయుడు, పూడూరు శ్యామ్, నాగేంద్ర యాదవ్ ,గంట రమేష్, గాంధీ, ఎంకె ప్రవీణ్, ఫారెస్ట్ అధికారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. “RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.